




# ఆదిలాబాద్ సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

బుధవారం 26 మార్చి 2025 పేజీలు 05

☆ మంచిర్యాల ★ నిర్మల్ ☆ కొమురం భీం ఆసిఫాబాద్


## గంజాయి నియంత్రణ పై

# పటిష్టమైన నిఘా ఉంచాలి

◆ దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ◆ ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలి ◆ చట్టబద్దంగా మంచిగా పని చేసినప్పుడు తప్పక గుర్తింపు వస్తుంది ◆ పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా



**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

అక్రమ రవాణా గంజాయి పై నిరంతరం పటిష్ఠమైన నిఘా ఉంచాలని రామగుండం సిపి అంబర్ కిషోర్ ఝా అన్నారు మంగళవారం నెలవారి సమీక్షాలో భాగంగా రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి, గోదావరిఖని, మంచిర్యాల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా కమిషనరేట్ కార్యాలయములో నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. డిసిపి లు, అడిషనల్ డీసీపీ అడ్మిన్,ఎసిపిలు, ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐలు పాల్గోన్న ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ స్టేషన్,డివిజినల్, జోన్లవారిగా పెండింగ్ కేసులకు సంబంధించి నేరస్థుల అరెస్టు, దర్యాప్తు, సాక్ష్యాధారాల సేకరణ, చార్జ్షీట్‌కు సంబంధించి ప్రస్తుత కేసుల స్థితిగతులపై పోలీస్ కమిషనర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రామగుండము పోలీస్ కమిషనరేట్ పరిధిలో నమోదైన గ్రేవ్ కేసులు, మహిళలపై నేరాలు, ఆస్తి నేరాలు, పోక్సో కేసులు, మిస్సింగ్, గంజాయి,రోడ్డు ప్రమాదాల కేసులకు సంబంధించి సమాచారంతో పాటు, కేసుల పరిష్కారం కోసం ఏ విధమైన చర్యలు తీసుకోవడం జరిగిందని మొదలైన అంశాలపై పోలీస్ కమిషనర్ పోలీస్ స్టేషన్ వారిగా పోలీస్ అధికారులతో సమీక్షా జరిపారు.నేరాల నియంత్రణ కోసం అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై పోలీస్ కమిషనర్ అధికారులతో చర్చించడం జరిగింది.




మిగితా.... 2లో

## ఏజెన్సీ ప్రాంత అభివృద్ధికి

# సహకరించండి

**అదిలాబాద్(నార్నూర్ ), సూర్య మేజర్ న్యూస్**

వెనుకబడిన ఆదివాసీ ఏజెన్సీ ప్రాంతం అభివృద్ధికి సహకరించాలని సర్పంచుల సంఘం రాష్ట్ర కార్యదర్శి బాణోత్ గజానంద్ నాయక్ నార్నూర్ మండల ప్రజాప్రతినిధులతో కలిసి మండల పర్యటనకు వచ్చిన నీతి అయోగ్ జాతీయ బృందం డైరెక్టర్ మృత్యుంజయ ఝా, డిప్యూటీ సెక్రెటరీ సుబోత్ కుమార్, కలెక్టర్ రాజర్షి షా, ఐటీడీఏ పిఓ ఖుష్బు గుప్తా, సబ్ కలెక్టర్ యువరాజ్ మార్మట్ లకు వినతిపత్రం అందజేశారు. నార్నూర్ మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, సాంఘిక సంక్షేమ మరియు మైనారిటీ జూనియర్ కళాశాలల ఏర్పాటు చేయాలనీ కోరారు. సాగునిటీ కోసం ఏంపల్లి, కొలాందరి ప్రాజెక్టులు నిర్మించాలన్నారు. సెంట్రల్ హెల్త్ సెంటర్ లో డాక్టర్లను నియమించి మెరుగైన వైద్య సేవలు అందించుటకు కృషి చేయాలనీ కోరారు. సానుకూలంగా స్పందించిన బృంద సభ్యులు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని అన్నారు. కార్యక్రమంలో జేఏసీ మాజీ చైర్మన్ ఉత్తం రాథోడ్,మాజీ జడ్పీటీసీ బ్రీజులాల్,మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ షేక్ దాదే అలీ,బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు జాదవ్ రెడ్డీ నాయక్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దేవ్ రావ్ లోఖండే, పి ఏ సి ఎస్ ఇంచార్జ్ చైర్మన్ సురేష్ ఆడే, డైరెక్టర్ కాంతారావు దుర్గే,మాజీ ఎంపీటీసీలు కోలట్కర్ పరమేశ్వర్,హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ సుల్తాన్ ఖాన్, ఆటో యూనియన్ ప్రెసిడెంట్ ఫెరోజ్ ఖాన్,శివాజీ పటేల్, దుర్గే నారాయణ, షేక్ హుస్సేన్, షేక్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.




## ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ సైట్ నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలి

**- జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి**



**ఆసిఫాబాద్ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి అన్నారు. మంగళవారం జిల్లాలోని రెబ్బెన మండలంలో కొనసాగుతున్న ఇందిరమ్మ మోడల్ హౌసింగ్ సైట్ నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. వేసవిలో ప్రజలకు త్రాగునీటి సమస్యలు తలెత్తకుండా మిషన్ భగీరథ నీరు అందని ప్రాంతాలలో ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా త్రాగునీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. మిషన్ భగీరథ పైప్ లైన్ల లీకేజీ, బోరు బావుల మరమ్మత్తు పనులను త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ప్రజలకు త్రాగునీరు,విద్యుత్, రహదారుల వంటి మౌలిక సదుపాయాలు కల్పించాలని, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు. వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా లబ్ధిదారులు తమ ఇంటి నిర్మాణాలను పూర్తి చేయాలని తెలిపారు. అనంతరం మండలంలోని పాసిగావ్ గ్రామంలో ఇందిరమ్మ మోడల్ ఇండ్ల నిర్మాణ పనులు, త్రాగునీరు, ప్రత్యామ్నాయ మార్గాలు, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు.మండలంలో ఎల్.ఆర్.ఎస్. నిర్వహణ ప్రక్రియపై పంచాయతీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. రెబ్బెన మండలంలో భూముల క్రమబద్ధీకరణ పథకం లక్ష్యాన్ని ఈ నెల 31వ తేదీలోగా 100 శాతం పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని తెలిపారు.పథకం ప్రాముఖ్యతను ప్రజలకు వివరిస్తూ అర్హులైన లబ్ధిదారులందరూ పథకం ఫలాలను సద్వినియోగం చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పథకం అమలులో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని,పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో పర్యటించి లబ్ధిదారులకు అవగాహన కల్పించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బిక్షపతి, మండల పరిషత్ అభివృద్ధి అధికారి, హౌసింగ్ శాఖ డి. ఈ. వేణుగోపాల్, పంచాయతీ కార్యదర్శులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పురపాలక సంఘాల ఆదాయ

# వనరులను అభివృద్ధి చేయాలి

**- జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**




**మంచిర్యాల,సూర్య మేజర్ న్యూస్ :**

జిల్లాలో పురపాలక సంఘాల ఆదాయ వనరులను అభివృద్ధి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ లోగలసమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్లో పురపాలక సంఘాల కమీషనర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని మున్సిపాలిటీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. స్వచ్ఛభారత్లో భాగంగా మున్సిపల్ పరిధిలో పారిశుద్ధ్యంపై పకడ్బంధీగా చర్యలు చేపట్టాలని, వార్డులను పరిశుభ్రంగా ఉంచాలని తెలిపారు. పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని పెయింటింగ్తో సహా అన్ని పనులను పూర్తి చేయాలని తెలిపారు. వ్యాపార, వాణిజ్య సంస్థల పన్నులతో పాటు ట్రేడ్ లైసెన్సు, ఆస్తి పన్నులను 100 శాతం వసూలు చేయాలని తెలిపారు. నూతన భవన నిర్మాణాలు, లే-అవుట్ల అనుమతులు, పారిశుద్ధ్యం, కూరగాయల యార్కెట్, విద్యుత్ చార్జీలు, వైబజార్, ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ ఇతర అన్ని అంశాలపై ప్రత్యేక దృష్టి సారించి, అధికారులు సమన్వయంతో పని చేసి మున్సిపాలిటీలకు అన్ని మార్గాలలో ఆదాయాన్ని సమకూర్చే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం చేపట్టిన ఎల్.ఆర్.ఎస్.-2020 పథకంలో భాగంగా అర్హులైన అభ్యర్థుల నుండి రుసుము వసూలు ప్రక్రియ వేగవంతం చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎఫ్.టి.ఎల్. పరిధిలో చేపట్టిన నిర్మాణాల యజమానులకు నోటీసులు జారీ చేసి తగు చర్యలు తీసుకోవాలని తెలిపారు. గతంలో సరైన అనుమతులు లేకుండా చేపట్టిన నిర్మాణాల వివరాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నియంత్రణ పై పటిష్టమైన నిఘా ఉంచాలి

**- పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా**

**మొదటి పేజీ తరువాయి..**

ఈ సందర్భంగా సిపి మాట్లాడుతూ ప్రతి ఒక్క పోలీస్ అధికారి చట్టబద్ధంగా పనిచేయాలని మంచిగా పని చేసినప్పుడు తప్పుక గుర్తింపు వస్తుందన్నారు. పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగే కార్యకలాపాలపై స్టేషన్ అధికారులకు ముందస్తు సమాచారం వుండాలని, ప్రతి కేసులో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి, ఎస్సీ,ఎస్టీ కేసులలో న్యాయపరంగా పారదర్శకంగా విచారణ జరపాలి. ప్రతి పోలీస్ స్టేషన్లో అధికారులకు సిబ్బందికి పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న అన్ని రకాల సమాచారం పై అవగాహనా ఉండాలి. విలేజ్ పోలీస్ ఆఫీసర్స్ వ్యవస్థను ఏర్పాటు చేసుకొని సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలనీ, సిసి కెమెరాలు జరిగే విషయాలను గుర్తించడం జరుగుతుంది అని అదే ప్రజలతో మంచి సత్సంబంధాలను కొనసాగిస్తే బయట చర్చ జరిగే ప్రతి ముందస్తు సమాచారం తెలుస్తుంది అని అన్నారు.దొంగతనాలు జరగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా వుంటూ,పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని ప్రధాన చోరీలకు పాల్పడిన నేరస్థులను గుర్తించడంతో పాటు చోరీ సోత్తును స్వాధీనం చేసుకోవాలని సూచించారుప్రతి రోజు ఒక రెండు గంటల పాటు పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదు దారులకు, బాధితులకు




కేటాయించాలి, రెండు గంటలు పెండింగ్ కేసులను సమీక్షా జరపాలని,ఏదైనా సంఘటన జరిగినప్పుడు,బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు సంఘటన స్థలానికి తప్పనిసరిగా వెళ్ళాలి.అప్పుడు క్షేత్రస్థాయిలో సమాచారం లభిస్తుంది అన్నారు. రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే ప్రాంతాలలో విలేజ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి.కిందిస్థాయి సిబ్బందితో మర్యాదగా ఏలాంటి భేదాలు లేకుండా ప్రవర్తించాలి. పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా ప్రవర్తించినట్లయితే శాఖ పరమైన చర్యలు తప్పవు అన్నారు. గంజాయి నియంత్రణకు పటిష్టమైన నిఘా వ్యవస్థను ఏర్పాటు చేయాలని రవాణా చేసే వారిని గుర్తించి, కేసులు నమోదు చేయాలి, గంజాయి సేవించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలనీ ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.ఈ సందర్భంగా గంజాయి స్వాధీనం కేసులలో ప్రతిభ కనబరిచిన అధికారులకు, సిబ్బందికి పోలీస్ కమిషనర్ చేతుల మీదుగా రివార్డులను అందజేశారు.ఈ సమావేశంలో మంచిర్యాల డిసిపి ఏ భాస్కర్ ఐపిఎస్.,పెద్దపల్లి డిసిపి కరుణాకర్, అడిషనల్ డిసిపి అడ్మిన్ సి రాజు,స్పెషల్ బ్రాంచ్ ఏసిపి రాఘవేంద్రరావు, గోదావరిఖని ఏసిపి.ఎం రమేష్,పెద్దపెల్లి ఏసిపి జి కృష్ణ, ట్రాఫిక్ ఏసిపి నరసింహులు, ఏసిపి మల్లారెడ్డి, ఏ ఆర్ ఏసీపీ ప్రతాప్, ఏఓ శ్రీనివాస్,సీఐలు, వివిధవింగ్స్ ఇన్స్పెక్టర్‌లు ,ఎస్ఐలు పాల్గొన్నారు.

## నిరుపేదరాలిని ఇల్లు కట్టుకుంటే ఎస్ అండ్ పీసీ సిబ్బందిచే నా ఇల్లు కూల్చివేయించారు

**- న్యాయం చేయాలని ఓ మహిళ ఆవేదన**

**బెల్లంపల్లి, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్:**

కూలిపని చేసుకొని జీవిస్తున్న తనకు ఉండటానికి ఇల్లు లేకపోవడంతో కన్నాల బస్తిలో ఇల్లు కట్టుకుంటే సింగరేణి ఎస్ అండ్ పీసీ సిబ్బంది అన్యాయంగా కూల్చి వేశారని ఓ మహిళ ఆవేదన వ్యక్తం చేసింది. మంగళవారం బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బండి రమాదేవి మాట్లాడారు.1992 లో నాటి మున్సిపల్ కౌన్సిలర్ జెళ్ళ శంకరయ్య తమకు ఇల్లు కట్టుకునేందుకు స్థలం ఇచ్చారని ఆమె తెలిపారు. అదే స్థలం ఇల్లు కట్టు కుంటానని ప్రస్తుత మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కు చెప్పి వారంరోజుల క్రితం ఇల్లు




కట్టుకున్నట్లు ఆమె తెలిపారు.మాజి మున్సిపల్ కౌన్సిలర్ పొట్ల సురేష్ అక్కడికి వచ్చి ఈ స్థలం తనదని ఇక్కడ ఇల్లు కట్టవద్దని బెదిరింపులకు గురి చేశాడని ఆమె ఆరోపించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే కు వివరించినట్లు ఆమె తెలిపారు. అంతే కాకుండా పొట్ల సురేష్ దగ్గర ఉండి తాము కట్టు కున్న ఇంటి వద్దకు వచ్చి పోటోలు, వీడియోలు కూడ తీసి నట్లు ఆమె పేర్కొన్నారు. తమ పై ఎస్ అండ్ పీసీ సిబ్బందికి చెప్పి వారిని తీసుకు వచ్చి మరి దగ్గర ఉండి తమ ఇల్లును కూల్చి వేయించాడని ఆమెచెప్పారు. తొమ్మిదేళ్ళ క్రితం భర్త చనిపోతే కూలి పని చేసుకొని అదే కన్నాల బస్తిలో ఉంటూ ముగ్గురు పిల్ల లను పోషిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి తనకు న్యాయం చేయాలని ఆమె కోరారు. ఈ సమావేశంలో బాధిత మహిళ కుటుంబీకులు సాయి కిరణ్ తేజ, రామ్ చరణ్ తేజ, ధీక్షా రాం శ్రీ,,అక్షయ తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి సత్తా చాటిన రాఘవేంద్ర లిటిల్ హన్స్

**జన్నారం, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్ :** 2025 - 26 విద్యాసంవత్సరానికి 6వ తరగతి నవోదయ ప్రవేశ పరీక్షలో జన్నారంలోని రాఘవేంద్ర లిటిల్ హన్స్ పాఠశాల విద్యార్థి మరోసారి సత్తా చాటారు. జన్నారం మండలం మొర్రిగూడ కు చెందిన విద్యార్థి ఆర్.శివ ప్రసాద్ నవోదయ ప్రవేశ పరీక్షలో సీటు సాధించి శభాష్ అనిపించుకున్నారు. నవోదయ సీట్ సాధించిన విద్యార్థి శివప్రసాద్ ను పాఠశాల చైర్మన్ ఎర్ర చంద్రశేఖర్ పుష్పగుచ్చమిచ్చి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎర్ర సంపత్, డీన్ హేమలత షిండే, ప్రిన్సిపల్ ఏ.శ్రీనివాస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ప్రతి మత్స్య సొసైటీ నిర్వహణకు 10 లక్షల అందించాలి

**మంచిర్యాల టౌన్, మార్చ్ 25,సూర్య మేజర్ న్యూస్:** ప్రతి మత్స్య సొసైటీ నిర్వహణకు 10 లక్షల రూపాయలు అందించాలి అని మత్స్యకారులు,మచ్చ కార్మిక సంఘం డిమాండ్ చేసారు.మంగళవారం మత్స్యకారులు,మచ్చ కార్మిక సంఘం మంచిర్యాల జిల్లా నెన్నెల మండలంలోని ఆవిడం గ్రామంలో మండల ముఖ్య బాధ్యత సమావేశం జరిగింది.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా బోడెంకి చందు మత్స్యకారుల సంఘం జిల్లా కార్యదర్శి హాజరై మాట్లాడుతూ మత్స్యకారులకు చాప పిల్లలకు బదులుగా సొసైటీ అకౌంట్లు నగదు బదిలీ చేయాలని కోరారు. తద్వారా నాణ్యమైన చాప పిల్లలు మత్స్యకారులు కొనుగోలు చేస్తారని అన్నారు. ఉచిత చాప పిల్లల పథకాల ద్వారా చాప పిల్లల కాంట్రాక్టర్లు అభివృద్ధి అయ్యారు తప్ప మత్స్యకారుల అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు. పెండింగ్ లో ఉన్న ఇన్సూరెన్స్, ఎక్సగ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు.చెరువులు, కుంటలు కబ్జాల నుంచి కాపాడాలని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో మత్స్యకారులకు ప్రాతినిధ్యం ఇవ్వాలని కోరారు.50 సంవత్సరాలు నుండిన మత్స్యకారులకు 5000 పింఛన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.చెరువులు,కుంటలు ఎండిపోయిన సొసైటీకి మచ్చ భరోసా కింద ప్రతి ఒక్కరికి నెలకు 15వేల రూపాయలు ఇచ్చి గ్రామాల్లోని వలసలను ఆపాలని కోరారు. మత్స్యకారుల అభివృద్ధికికేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆశన్న, రాజేందర్,సంతోష్,వెంకటేష్,చంద్రశేఖర్,మల్లేష్, భీమన్న,మధు,కిరణ్ నరేష్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.



**కోమురం భీం కాలనీని**

## మంత్రి సీతక్క సందర్శించాలి

**- డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్**

**ఆదిలాబాద్ మార్చ్ 25,సూర్య మేజర్ న్యూస్**

పట్టణంలో ని కోమురం భీమ్ కాలనీ ని మంత్రి సీతక్క సందర్శించి ఆదివాసులకు ఇండ్ల పట్టాలను మంజూరు చెసి ఇందిరమ్మ ఇండ్లను



నిర్మించాలని దళిత బహుజన ఫ్రంట్( డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. ఇండ్ల స్దలాల కొసం పోరాటం చేస్తున్న అదివాసులకు మంగళవారం నాడు డిబిఎఫ్, వివిధ ప్రజా సంఘాలు మద్దతు ప్రకటించాయి ఆదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గణేష్ గోడం అధ్యక్షతన జరిగిన సమావేశంలో డిబిఎఫ్ నేత పి.శంకర్ మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాలుగా ఇండ్ల స్థలాల కొసం పొరాటం చేస్తున్న ప్రభుత్వం స్పందించకుండా నిర్లక్ష్యం వహించడం తగదన్నారు.పేదలకు ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తున్నప్పటికి అదివాసులకు ఎందుకు ఇండ్ల పట్టాలను మంజూరు చేయడం లేదని ప్రశ్నించారు.ప్రభుత్వ భూములన్ని పేదలవేనని ఐఎఎస్ శంకరన్ సూక్తులను గుర్తు చేశారు. అదివాసి గుడిసెవాసులకు మిషన్ భగిరధ నీటిని సరఫరా ,విద్యుత్ నిలిపి వెసి నరకయాతనకు గురి చేస్తున్నారు



అదివాసి తుడుం దెబ్బ రాష్ట్ర వర్కింగ్ అధ్యక్షుడు గణేష్ గోడం మాట్లాడుతూ ఇండ్ల పట్టాల కోసం రాష్ట్ర పతి,ప్రధాన మంత్రి,ముఖ్యమంత్రి,గవర్నర్ లకు ఉత్తరాల ఉద్యమం చెపట్టమన్నారు. మంత్రి సీతక్క దృష్టి కి సైతం తీసుకెళ్ళగా కాలనీని సందర్శిస్తానని హామి ఇవ్వగా ఆమె రాకుండా స్థానిక కాంగ్రెస్ నాయకులు అడ్డుకొవడం తగదన్నారు కార్యక్రమంలో డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చుంచు రాజేందర్,డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన,వివిధ సంఘాల నాయకులు వినొద్,అభిషెక్,వేణు,వికస్ ఉయిక ఇంద్ర సోయం లలితా ఆత్రం భుజంగరావు ఆత్రం గణపతి సలాం వరుణ్ వేడ్మ ముకుంద్ వేట్టి మనోజ్,మహిళలు యువకులు తదితరులు పెద్దయెత్తున పాల్గొన్నారు.

## ఆర్టిఫీషియల్ ఇంటెలిజేన్సీ ల్యాబ్ ను ప్రారంభించిన సబ్ కలెక్టర్ శ్రద్దా శుక్లా

**కాగ జ్ నగర్ సూర్య మేజర్ న్యూస్ మార్చ్ 25.**

ఎఫ్ఎల్ఎన్‌లో వెనకబడ్డ విద్యార్థుల కోసం కాగజ్ నగర్ మండలంలోని ఉన్నత పాఠశాల ఆరెగూడలో ప్రాథమిక స్థాయి విద్యార్థుల కోసం ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ల్యాబ్‌ను మంగళవారం కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల ప్రారంభించడం జరిగింది. ఆమె మాట్లాడుతూ చదువులో వెనుకబడ్డ , బడి మానివేసే విద్యార్థుల కోసం నేడు ఆరెగూడ ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటుచేసిన కృత్రిమ మేధ ల్యాబ్ బాష,గణిత సామర్థ్యాల సాధన (ఎస్ఎల్ఎన్)పెంపునకు ఎంతగానో దోహదపడు తుందని,కృత్రిమ మేధను విద్యారంగంలో అమలు చేయడం చాలా ఉపయోగకరమైన ఆలోచన అని, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేలా బోధన చేయాలన్నారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అనేది విద్యార్థులకు వారి వారి స్థాయిలకు అనుగుణంగా సాధనతో పాటు విద్యా బోధన చేస్తుందని, ఒక్కొక్క కంప్యూటర్ పదిమంది ఉపాధ్యాయులతో సమానమని, కావున విద్యార్థులందరూ సద్వినియోగపరచుకోవాలని విద్యార్థుల్లో ప్రేరణ నింపడం జరిగింది.ప్రభుత్వం పలు కార్యక్రమాలను అమలు చేస్తున్నా ప్రాథమికస్థాయిలో భాషలో అభ్యసనా సామర్యాలతో పాటు గణితంలో చతుర్విద ప్రక్రియల్లో వెనుకబాటులోనే ఉంటున్నారని తెలిపారు. కావున ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (కృత్రిమ మేధ) సాయంతో ప్రాథమిక పాఠశాలల్లో ప్రధానంగా 3,4,5 తరగతుల విద్యార్థుల్లో మెరుగైన అభ్యసన సామర్థ్యాలను సాధించడం జరుగుతుందన్నారు. వారానికి నాలుగు రోజులపాటు నిర్వహించే కృత్రిమ మేధ బోధన ద్వారా విద్యార్థుల్లో తప్పనిసరిగా అభ్యసన స్థాయిలు మెరుగుపడతాయని వారు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో అకాడమిక్ మానిటరింగ్ అధికారి ఉప్పులేటి శ్రీనివాస్, మండల మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్,తహసిల్దార్ కిరణ్,ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయుడు పర్శ చంద్రశేఖర్, ప్రాథమిక పాఠశాల హెడ్మాస్టర్ విజయలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ లావణ్య,ఉపాధ్యాయులు పాల్గొనడం జరిగింది.



#### లింగ నిర్ధారణ పరీక్ష

# చట్టరీత్యా నేరం

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల ,సూర్య మేజర్ న్యూస్ :**

లింగ నిర్ధారణ పరీక్ష చేయడం, చేయించుకోవడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని జిల్లా కలెక్టర్ కుమార్ దీపన్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ సమావేశ మందిరంలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి అర్పిత మారంరెడ్డి,జిల్లా అదనపు కలెక్టర్ సంపత్ మోతిలాల్, జిల్లా వైద్య-ఆరోగ్యశాఖ అధికారి డా. హరీష్ రాజ్‌లతో కలిసి పి.సి.పి.ఎన్.డి.టి. గర్భధారణ పూర్వ, గర్భస్థ పిండ ప్రక్రియ లింగ ఎంపిక నిషేధ చట్టం, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్టుపై జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ లింగ నిర్ధారణ పరీక్ష చట్టరీత్యా నేరమని, పాల్పడిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో 52 స్కానింగ్ సెంటర్లు పని చేస్తున్నాయని, ఇందులో 4 ప్రభుత్వ ఆసుపత్రులలో, 48 ప్రైవేట్ వైద్యుల ద్వారా సెంటర్లు నిర్వహించబడుతున్నాయని తెలిపారు. పుట్టబోయేది ఆడబిడ్డ,మగబిడ్డ అని తెలియజేయకూడదని, లింగ నిర్ధారణ పరీక్షలు చేసిన వారికి, చేయించుకున్న వారికి, ప్రోత్సహించిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి, జైలు శిక్ష విధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో "భ్రూణ హత్యలు అపేద్దాం.. అడపిల్లలను రక్షించుకుందాం..." అనే నినాదంతో ప్రజలలో అవగాహన కల్పించడం జరుగుతుందని, ఒక్క ఆడపిల్లను కోల్పోతే ఒక స్నేహితురాలు, ఒక సోదరి, ఒక బొమ్మ, ఒక ఇల్లాలు, ఒక తల్లిని కోల్పోతామని తెలిపారు. జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, వేమనపల్లి మండలాలలో తగ్గిన బాలికల నిష్పత్తిపై సమగ్ర విచారణ జరుపాలని అధికారులను ఆదేశించారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో అన్ని సౌకర్యాలు ఉండాలని, వైద్యుల వివరాలు, అందిస్తున్న సేవల సంబంధిత ధరల పట్టిక ప్రదర్శించాలని, స్కానింగ్ మిషన్ వద్ద ఎలాంటి పోస్టర్లు ఉంచకూడదని, స్యానింగ్ సెంటర్ విశాలంగా ఉండాలని తెలిపారు. అనుమతి కలిగిన స్కానింగ్ సెంటర్ సంబంధిత వైద్యులు అందుబాటులో లేని సమయంలో ఆయా స్కానింగ్ సెంటర్లను మూసి ఉంచాలని తెలిపారు. క్రొత్తగా 5 స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్ కొరకు వచ్చిన ప్రతిపాదనలలో అన్ని సౌకర్యాలు



కలిగిన స్కానింగ్ సెంటర్లకు అనుమతులు జారీ చేయాలని తెలిపారు. ప్రతి స్కానింగ్ సెంటర్లో స్కానింగ్ చేసిన వారి వివరాలను హార్డైన్స్లో భద్రపరచాలని, గర్భవతుల వివరాలను ప్రతి రోజు నమోదు చేయాలని, మల్టీ స్పెషాలిటీ అసుపత్రులలో ఉన్న స్కానింగ్ పరికరాలు, ఎక్స్-రేలకు సంబంధించిన వైద్యులు,సాంకేతిక నిపుణులు అందుబాటులో ఉండాలని,లేని వారెపై చర్యలు తీసుకోవాలని తెలిపారు.జిల్లాలోని క్లినికల్ ఎస్టాబ్లిష్ మెంట్ యాక్టు ప్రకారం 268 ప్రైవేట్ ఆసుపత్రులు (డెంటల్, ల్యాబ్లు, పిజియోథెరపి, క్లినిక్లు, ఆయుష్ కేంద్రాలు, స్కానింగ్ సెంటర్లు) నమోదు చేసుకోవడం జరిగిందని, అన్ని కేంద్రాలను బృందాల ద్వారా తనిఖీ చేపట్టాలని ఆదేశించారు. వైద్యులు అందుబాటులో లేని కేంద్రాలను మూసి ఉంచాలని తెలిపారు. జిల్లాలోని ఆర్.ఎం.పి., పి.ఎం.పి.లు ప్రథమ చికిత్స మాత్రమే అందించాలని,ఆర్.ఎం.పి.లు, పి.ఎం.పి.లు, ప్రైవేట్ ఆయుర్వేద వైద్యులు అల్లోపతి వైద్యం చేయకూడదని, ఒకవేళ చేసినట్లుగా నిర్ధారణ అయితే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని తెలిపారు. అనంతరం కార్యక్రమ సంబంధిత గోడప్రతులను ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రామ్ అధికారి డా. ఎ.ప్రసాద్, డా. కృపాబాయి, మాస్ మీడియా అధికారి బుక్క వెంకటేశ్వర్లు. ఎస్.ఓ కాంతారావు, ఎన్.జి.ఓలు డా. రాధిక, ఐ.ఎం.ఎ. అధ్యక్షులు డా.రమణ, సి.ఐ. ప్రమోద్రావు, సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

---

### ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం పనులు త్వరగా పూర్తి చేయాలి

#### - జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే

**కాగజ్‌నగర్ ,సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలో చేపట్టిన నమూనా ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మంగళవారం కాగజ్ నగర్ పట్టణంలో నూతనంగా నిర్మిస్తున్న నమూనా ఇందిరమ్మ ఇంటి నిర్మాణ పనులను జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారి,



సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్లాలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నిర్దేశిత సమయంలోగా నిర్మాణ పనులు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అర్హులైన నిరుపేదలకు గూడు కల్పించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంలో అర్హులైన లబ్ధిదారులకు పథకం ఫలాలు అందే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. జిల్లాలో చేపట్టిన ఇందిరమ్మ నమూనా ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేయాలని, సంబంధిత అధికారులు నిరంతరం పనులను పర్యవేక్షిస్తూ నాణ్యత ప్రమాణాలు పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి రిజిస్టర్లు, రికార్డులు పరిశీలించారు.

### ఆశ వర్కర్లకు గౌరవ వేతనం ప్రభుత్వం చెల్లించాలి

**భైంసా రూరల్,మార్చ్ 25,సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లోనే గ్రామస్థాయిలో ఆరోగ్య పరిరక్షణకై పనిచేస్తున్న ఆశా వర్కర్లకు ఫిక్స్ వేతనంగా 18,000 రూపాయలు, ప్రమోషన్,పిఎఫ్,ఈఎస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించాలని



భైంసా మండల ఆశావర్కర్ల సంఘం అధ్యక్షురాలు మరకంటి విజయ ఆశా వర్కర్ల తరఫున రాష్ట్ర ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. అంతేకాకుండా ప్రస్తుత అసెంబ్లీ సమావేశాలలో అసెంబ్లిని ముందస్తు ముట్టడి చేస్తున్నారన్న భావనతో ఆశ వర్కర్లను హౌస్ అరెస్ట్ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో వాటోలి గ్రామ ఆశా వర్కర్ లావణ్య, తిమ్మాపూర్ గ్రామం ఆశా వర్కర్ ప్రతిభ ఉన్నారు.

---

### సబ్ కా సాత్.. సబ్ కా వికాస్.. అని చెప్పే కేంద్ర నినాదంలో దళితులు ఎక్కడ ?

#### - దళితులకు న్యాయం, సమగ్ర అభివృద్ధి జరగాలి

#### - పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ

**మందమర్రి, మార్చ్ 25, సూర్య మేజర్ న్యూస్.**

సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అని చెప్పిన కేంద్ర ప్రభుత్వ నినాదంలో దళితులు లేరని, దళితులకు న్యాయం, సమగ్ర అభివృద్ధి జరగాలని అదే నిజమైన వికాస్ కావాలని పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పష్టం చేశారు. ఆర్థిక బిల్లుపై సోమవారం పార్లమెంట్లో కాంగ్రెస్ పార్టీ తరపున వంశిక్రిష్ణ మాట్లాడుతూ దళితులకు జరుగుతున్న అన్యాయాలు, వాటాపై పార్లమెంట్ సమావేశాల్లో ఘాటుగా ప్రశ్నించారు. సబ్‌కా వికాస్ అని చెప్పిన కేంద్ర ప్రభుత్వం దళితుల అభివృద్ధి కోసం నిధులు కేటాయించామన్న హామీ ఇచ్చినప్పటికీ, అసలు ఈ బడ్జెట్‌లో ఆ నిధులు ఎక్కడ



కేటాయించారని ప్రశ్నించారు. దళితుల అభివృద్ధి ఎక్కడ కనిపిస్తోంది, మా హక్కైన వాటా ఎందుకు అందడం లేదని ప్రశ్నించారు. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 46 ప్రకారం ప్రభుత్వం దళితుల విద్యా, ఆర్థిక అభివృద్ధిని ప్రోత్సహించాలి, సామాజిక అన్యాయాల నుండి రక్షించాలి కానీ ఈ బడ్జెట్‌లో సంక్షేమ నిధుల కేటాయింపు కేవలం 1,65 లక్షల కోట్లు ఇది మొత్తం బడ్జెట్‌లో కేవలం 3.25% మాత్రమే, కానీ దళితులు దేశ జనాభాలో 16% ఉన్నారని, మాకు తగిన వాటా ఎందుకు ఇవ్వడం లేదని, డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ చెప్పిన విధంగా దళిత వ్యాపారులకు ప్రత్యేక పన్ను రాయితీలు, విద్యా, ఉపాధి అవకాశాల పెంపు, సాంకేతిక అభివృద్ధి, పరిశ్రమల విస్తరణ కోసం ప్రత్యేక ప్రోత్సాహకాలు అందించాలనీ డిమాండ్ చేశారు. కర్ణాటక, తెలంగాణలో దళిత సమాజానికి ప్రత్యేకంగా దృష్టి సారించాలని, ఎస్సీ కాలనీల అభివృద్ధి, గృహ నిర్మాణం మెరుగుపరచాలని, తెలంగాణ దేశ జిడిపి లో 36% కంటే ఎక్కువ వాటా ఇస్తుంటే, కేవలం 15% నిధులు మాత్రమే తిరిగి రావడం అన్యాయం అని కేంద్రాన్ని నిలదీశారు. బీజేపీ కుంభ మేళా కి రైళ్లు కేటాయించిన విధంగా పెద్దపల్లి నుండి తిరుపతి, శబరిమలై కి ప్రయాణికులకు ప్రత్యేక రైలు కల్పించాలని, పెద్దపల్లిలో బిపిఓ కేంద్రం ఏర్పాటు చేయాలని, చెన్నూరులో టెక్స్టైల్ పార్కులు ఏర్పాటు, ఎన్‌టీపీసీ, సింగరేణి విస్తరణతో కొత్త ఉద్యోగాలు కల్పించాలని, ధర్మపురి, రామగిరి దేవాలయాలను పర్యాటక కేంద్రాలుగా అభివృద్ధి చేయాలని, దళితుల కోసం కోల్డ్ స్టోరేజ్, గిడ్డంగి సదుపాయాలు అందించాలని, పెద్దపల్లి, మంచిర్యాల రైల్వే స్టేషన్ లు అభివృద్ధి చేయాలని, తెలంగాణకు, అలాగే పెద్దపల్లికి తగిన నిధుల కేటాయింపులు జరగాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు.

---

#### శ్రీనిధి రుణ బకాయిల వసూలును

## త్వరితగతిన పూర్తి చేయాలి

#### - స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్

**నిర్మల్ మార్చి 25, సూర్య మేజర్ న్యూస్**

శ్రీనిధి రుణ బకాయిల వసూలును త్వరితగతిన పూర్తి చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్ అధికారులను ఆదేశించారు.మంగళవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో శ్రీనిధి రుణాలపై ఆయన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిర్ణిత గడువులోగా శ్రీనిధి రుణాల వసూలు ప్రక్రియ పూర్తిచేయాలని ఆదేశించారు. మండలాల వారిగా మహిళా సంఘాల సంఖ్య, మంజూరు చేసిన రుణాలు, ఇప్పటివరకు సంఘాలు చెల్లించిన బకాయిలకు సంబంధించిన వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఇన్ చార్జి డిఆర్డీఓ శ్రీనివాస్, మెప్మా పిడి సుభాష్, శ్రీనిధి ప్రాంతీయ సమన్వయకర్త సరిత, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



### ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన

**భీమిని, మార్చి25, సూర్య మేజర్ న్యూస్**

భీమిని మాజీ ఎంపీపీ పోతురాజుల రాజేశ్వరి లక్ష్మణ్ ,శ్రీరామ సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిబిరానికి విశేష స్పందన లభించింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భీమిని సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ కుమార్ పాల్గొని శిబిరాన్ని ప్రారంభించారు.ఈ శిబిరంలో 46 మంది కంటి సమస్య ఉన్నవాళ్లు పరీక్షించుకోగా 17 మందికి కంటి శుక్లాల శస్త్ర చికిత్స అవసరం ఉన్నట్లు గుర్తిచారు, ఆప్తమాలజీ టెక్నీషియన్ అంజన్న నిర్ధారించారు. ఆపరేషన్ అవసరమైన 17 మందిని లయన్ కంటి ఆసుపత్రి, బెల్లంపల్లికి తీసుకువెళ్లి ఆపరేషన్ చేయించడం జరుగుతుందని నిర్వాహకులు, శ్రీరామ సేవా సమితి అధ్యక్షులు పోతురాజుల లక్ష్మణ్ తెలిపారు. కార్యక్రమంలో భీమిని బారాస సీనియర్ నాయకులు రాజయ్య,రమేష్,ఠాకూర్‌జైపాల్‌సింగ్,హరిసింగ్,శంకర్, బానేష్, సుగుణాకర్,మల్లేష్,శ్యామ్,అంజి,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



### వార్షిక రుణ లక్ష్యాల సాధనకు

## సమన్వయంతో కృషి చేయాలి

### - జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్




**మంచిర్యాల ప్రతినిధి,సూర్య మేజర్ న్యూస్ :** జిల్లా వార్షిక రుణ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేలా బ్యాంకర్లు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సమావేశ మందిరంలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ తిరుపతి, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎ.జి. ఎం. డెబోజిత్ బౌరా, నాబార్డ్ డి.డి. ఎం. అబ్దుల్ రవూఫ్, తెలంగాణ గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ పి.మురళీమోహన్రావు, టి.జి.బి. ఆదిలాబాద్ రీజనల్ మేనేజర్ ప్రభుదాస్ లతో కలిసి వివిధ బ్యాంకుల అధికారులతో రుణ లక్ష్యసాధనపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ. ఆర్థిక సంవత్సరంలో డిసెంబర్-2024 వరకు పంట రుణం క్రింద 1295 కోట్ల రూపాయలు, వ్యవసాయ రంగానికి 1980 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు 460 కోట్ల రూపాయలు, గృహ నిర్మాణ రుణాల లక్ష్యం 280 కోట్ల రూపాయలు,విద్యా రుణాలు 20 కోట్ల రూపాయలు, ప్రాధాన్యత రంగాల క్రింద 2522 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ముద్ర రుణాల క్రింద 18 వేల 374 మందికి 156 కోట్ల రూపాయలు అందించడం జరిగిందని, 5 వేల 672 స్వయం సహాయక సంఘాలకు గాను 575 కోట్ల రూపాయలు, వ్యవసాయ దీర్ఘకాలిక గుణాలు 320 కోట్ల రూపాయలు సాధించడం జరిగిందని తెలిపారు. ప్రధాన మంత్రి ఉపాధి కల్పన కార్యక్రమంలో భాగంగా జిల్లాలో 75 ప్రాజెక్టుల లక్ష్యంకు గాను 43 ప్రాజెక్టులకు రాయితీ రుణాలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ప్రధానమంత్రి జనధన్ పథకం క్రింద 3 లక్షల 34 వేల 52 మందికి ఖాతాలు తెరువడం జరిగిందని, ప్రధానమంత్రి జీవనజ్యోతి భీమా యోజన పథకం క్రింద 1 లక్షా 18 వేల 379 మందికి, ప్రధానమంత్రి సురల్లా భీమా యోజనలో 2 లక్షల 97 వేల 781 మందికి, అటల్ పెన్షన్ యోజన పథకం క్రింది 42 వేల 702 మందికి లబ్ది చేకూరిందని తెలిపారు, మంచిర్యాల జిల్లాకు చెందిన 181 మందికి గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థల ద్వారా శిక్షణ అందించడం జరిగిందని తెలిపారు. జిల్లాకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం మంజూరైందని, త్వరలో ప్రారంభించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంలో తక్కువ శాతం వడ్డీతో రుణం మంజూరు చేయడం జరుగుతుందని, అర్హత, అనుభవం గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని, పథకం ఫలాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. విరు వ్యాపారాలు, విద్య, గృహ రుణాలను వినియోగించుకునే విధంగా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. సూక్ష్మ, చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపన, అభివృద్ధిపై ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ప్రజలకు వివరించాలని తెలిపారు, రైతులు, వ్యాపారస్తులు, ఎస్.సి., ఎస్.టి. కార్పొరేషన్లతో పాటు కేంద్ర ప్రభుత్వ పథకాలకు సంబంధించిన పథకాల కోసం



అభ్యర్థులు చేసుకున్న దరఖాస్తులను త్వరగా పరిశీలించి పరిష్కరించే విధంగా కృషి చేయాలని తెలిపారు. వ్యవసాయ సాగుకు సంబందించి రుణాలు పొందిన రైతులు సకాలంలో తిరిగి చెల్లించి అవసరమైన నూతన రుణాలు పొందేలా అధికారులు రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. రుణ ప్రణాళిక లక్ష్యాలను సాధించే విధంగా బ్యాంక్ అధికారులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు, బ్యాంకుల మేనేజర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మంచిర్యాలలో గుండాయిజం,గంజాయిని పెంచింది దివాకర్ రావె-కాంగ్రెస్ నాయకులు

**మంచిర్యాల టౌన్, మార్చ్ 25,సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్ రావు పట్టణం గుండాయిజం,గంజాయిని పెంచింది అని కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావుపై అసత్య ఆరోపణలు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు.ఎమ్మెల్యే ఎక్కడ అక్రమాలు చేశారో,ఎవరిని బెదిరించారో దివాకర్ రావు నిరూపించాలని లేకపోతే గాజులు,చీర కట్టుకుని ప్రజల సమక్షంలో ఎమ్మెల్యేకు క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు.మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నస్పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ సురిమిల్ల వేణు సోమవారం మీడియా సమావేశంలో దివాకర్ రావు చేసిన ఆరోపణలను ఖండిస్తూ మండిపడ్డారు. దివాకర్ రావు ఎమ్మెల్యేపై చేసిన ఆరోపణలు



నిరూపిస్తే తాను చీర,గాజులు ధరించి ఆయనకు క్షమాపణలు చెబుతానని అన్నారు. వయసు మీద పడడం,అధికారం లేకపోవడంతో దివాకర్ రావుకు మతిభ్రమించినట్లుగా కనిపిస్తోందని అన్నారు. ఆయన తనయుడు విజిత్ రావు స్పందించి మంచి వైద్యం అందించాలని అందుకు ప్రేమ్ సాగర్ రావు కూడా సహకరిస్తారని చెప్పారు. నస్పూర్ లో,టీఎన్జీవో కాలనీలో బీఆరెస్ నేతలు భూములు కబ్జా చేసింది నిజం కాదా అని ప్రశ్నించారు. మళ్లీ టికెట్ రావడం,గెలవడం బీ ఆర్ ఎస్ ప్రభుత్వం రావడం అనేది పగటి కలేనని వేణు తెలిపారు.పట్టణం లో ఐబీ చౌరస్తా నుంచి లక్ష్మీ టాకీస్ వరకు అనాలోచితంగా నిర్మించిన సర్కిళ్ళు 11 మంది ప్రాణాలు తీసిందని అందుకు దివాకర్ రావు కారణం కాదా అని కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు తూముల నరేష్ నిలతీశారు.సర్కిళ్ల ను కుదించి ప్రయాణీకులకు ఇబ్బంది లేకుండా చేస్తున్న ఎమ్మెల్యేపై కడుపుమండి తప్పుడు విమర్శలు చేయడం అజ్ఞానానికి నిదర్శనమని అన్నారు. ఉమర్ మియా కాలనీ భూ యజమానులు సుదీర్ఘ కాలం సమస్యను పరిష్కరించకుంటే ఎమ్మెల్యే పై నిందలు వేయడం ఏమిటని అన్నారు. బి ఆర్ ఎస్ హయాంలో త్రై బజార్ లో అక్రమాలు జరిగితే మొత్తానికి రద్దు చేసి చిరు వ్యాపారులకు ఆర్థిక వెసులుబాటు కల్పించిం సొంత డబ్బులను మున్సిపాలిటీ కి కట్టింది ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు కాదా అని ప్రశ్నించారు.మంచిర్యాల లో గుండాయిజం గంజాయిని పెంచింది నీవు,నీ కుమారుడని జగమెరిగిన సత్యం అని ఆరోపించారు.నా అంత శుద్ధపూస లేదని సెల్ఫ్ డబ్బా కొట్టుకునే దివాకర్ రావు గ్రీన్ సిటీ వెంచర్ వాళ్ళను బ్రిడ్జి నిర్మించిన కాంట్రాక్టర్ దగ్గర 30 లక్షలు వసూలు చేశాడని అన్నారు. నీకుమారున్నీ నక్సలైట్లు ఎందుకు హెచ్చరించారు.పెరుగన్నం ఎందుకు నిలిపి వేశారో ప్రజలకు దివాకర్ రావు జవాబు చెప్పాలని హితవు పలికారు.

## బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలి

### - బీఆర్ఎస్ నాయకులు డాక్టర్ రాజా రమేష్

**రామకృష్ణాపూర్, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్**

మాజి ముఖ్యమంత్రి కేసిఆర్ పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకుడు, హెూం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని చెన్నూర్ బీఆర్ఎస్ పార్టీ నాయకుడు డాక్టర్ రాజా రమేష్ అన్నారు, అలాగే బండి సంజయ్ నిరాధారమైన ఆరోపణలు చేసినందుకు తనపై కేసు నమోదు చెయ్యాలని చెన్నూర్ నియోజకవర్గం క్యాతనపల్లి మున్సిపాలిటీ పోలీసుస్టేషన్ ఫిర్యాదు ఇవ్వడం జరిగింది. బండి సంజయ్ పైన తగిన చర్యలు తీసుకోవాలని లేని ఎడల తనను ఎక్కడ పడితే అక్కడ అడ్డుకుంటామని బీఆర్ఎస్ పార్టీ నాయకులు హెచ్చరించారు. తెలంగాణకు సెంట్రల్ నుండి నిధులు కేటాయించే ఆలోచన ధైర్యం లేదు కానీ తెలంగాణ రాష్ట్రనీ సాధించిన కెసిఆర్ పైన ఇష్టానుసారంగా మాట్లాడడం నీ అవివేకానికి నిదర్శనం అని అన్నారు. మీకు చేతనైతే తెలంగాణకు నిధులు తేవాలని సూచించారు. ఇంకొకసారి కెసీఆర్ ని కానీ బీఆర్ఎస్ పార్టీ పైన నోరు జారితే కబార్ధార్ అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కంబగొని సుదర్శన్ గౌడ్, సీనియర్ నాయకులు జాడి శ్రీనివాస్, రామిడి కుమార్, గడ్డం రాజు, టైలర్ రాజు, స్వరూప మాజి ప్రజాప్రతినిధులు పోగుల మల్లయ్య, రేవేల్లి ఓదెలు, జిలకర మహేష్, పారుపెల్లి తిరుపతి, జక్కనబోయిన కుమార్, యువ నాయకులు ఆర్నే సతీష్, కొండ కుమార్, లక్ష్మీ కాంత్, ఆశనవేణి సత్యనారాయణ, చంద్రకిరన్, సాయి కృష్ణ, దినేష్, క్రాంతి, నస్పూరి శివ, గోనే రాజేందర్, బుధగడ్డ రమేష్,ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

### ఉచిత కంటి వైద్య శిబిరాన్ని

## ఉపయోగించుకోండి- డా,పాల్వాయి

**కాగజ్ నగర్ , సూర్య మేజర్ న్యూస్**

ప్రజాబంధు ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాగజ్ నగర్ పట్టణంలోని ప్రజా లైఫ్ కేర్ ఆస్పత్రిలో మంగళవారం ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించడం జరిగింది. 35మందిని పరీక్షించగా అందులో 20 మందికి ఆపరేషన్ అవసరమని, వారికి విడతల వారిగా ఆపరేషన్ నిర్వహిస్తామని, అలాగే ప్రతి మంగళవారం కంటి పరీక్షలు నిర్వహించబడునని తెలిపారు. కంటి శుక్లాలు ఉన్నవారు, కంటి చూపు మందగించిన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఫౌండేషన్ అధ్యక్షులు డా.పాల్వాయి హరీష్ బాబు తెలిపారు.

## శునకం అడ్డు రావడంతో ఆటో అదుపుతప్పి బోల్తా

**సారంగాపూర్, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్**

సారంగాపూర్ శివారులో గల దేవితండా నుండి సారంగాపూర్ వైపు వస్తున్న టిఎస్01యుఏ0827 నెంబర్ గల పాసెంజర్ ఆటో శునకం అడ్డు రావడంతో డ్రైవర్ గణేష్ జాదవ్ సడన్ బ్రేక్ వేయడం తో ఆటో బోల్తా పడి అందులో గల హస్నాపూర్, ఉట్నూర్ మండలానికి చెందిన వ్యక్తులు మరోని భాయి, యతి నాయక్, సుష్మిత అను వ్యక్తులకు స్వల్ప గాయాలు అయ్యాయని వారిని వెంటనే ఆసుపత్రి కి పంపించి సంఘటన పై కేసు నమోదు చేశామని ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.

## ఆశా కార్యకర్తల నిరసన

**దస్తురాబాద్.సూర్య మేజర్ న్యూస్ :**

ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఆశా కార్యకర్తలకు వేతనం పెంచుతమని హామీ ఇచ్చి అధికారం లోకి వచ్చి 15 నెలలు గడిచిన ఆశా కార్యకర్తల వేతనం గురించి పట్టించుకోకపోవడం తో సోమవారం అసెంబ్లీ ముట్టడికి యత్నించిన ఆశా లను అడ్డుకొని అరెస్ట్ చేయడాన్ని నిరసిస్తూ మంగళవారం దస్తూరాబాద్ మండల ఆశా కార్యకర్తల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోనీ రహదారి పై నిరసన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ కార్యకర్తలు అనసూయ, రజిత, లక్ష్మి, గోదావరి, తదితరులు పాల్గోన్నారు.

## న్యాయవాదుల విధుల బహిష్కరణ

**లక్షెట్టిపేట,మార్చి 25, సూర్య మేజర్ న్యూస్:**


హైదరాబాద్ లో న్యాయవాది ఇజ్రాయెల్ ఎర్ర బాబు హత్యకు నిరసనగా మంగళవారం స్థానిక న్యాయవాదులు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ గడికొప్పుల కిరణ్ మాట్లాడుతూ న్యాయవాదిని హత్య చేయడం హేయమైన చర్య అని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు న్యాయవాదుల రక్షణకు వెంటనే ప్రత్యేక చట్టాలను తీసుకురావాలని డిమాండ్ చేశారు. న్యాయాన్ని రక్షించే న్యాయవాదులకే రక్షణ లేనప్పుడు సామాన్యులకు ఎలా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గత కొంతకాలంగా న్యాయవాదులపై జరుగుతున్న దాడులను చూస్తుంటే న్యాయ వ్యవస్థ ఉనికికే ప్రమాదంగా మారనున్నదన్నారు. ఈ హత్యను తీవ్రంగా ఖండిస్తున్నట్లు బార్ అసోసియేషన్ తెలిపింది. ఈ నిరసన కార్యక్రమంలో న్యాయవాదులు గాండ్ల సత్యనారాయణ, రాజేశ్వర్ రావు, భూమ్ రెడ్డి, కోమిరెడ్డి సత్తన్న,కారుకూరి సురేందర్,గోవిందా రావు, గుండారపు పద్మ, ప్రదీప్, మల్లికార్జున్, రెడ్డిమల్ల ప్రకాశం తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తా !

### - నాది ఆవేశం కాదు! ఆవేదన?:రావిశ్రీను

**కాగజ్‌నగర్, సూర్య మేజర్ న్యూస్**

కొమురం భీం జిల్లాలో ఇద్దరు ముగ్గురు నాయకులు మినిస్టర్ సీతక్కకి తప్పుడు సమాచారం ఇస్తూ తప్పుదారి పట్టిస్తున్నారు.మంగళ వారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్లో సిర్పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి రావి శ్రీనివాస్ పై క్రమశిక్షణ కమిటీ చైర్మన్ ఇచ్చిన నోటీసకి చిన్నారెడ్డికి వివరణ తెలుపుతూ లేక సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రావి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు జరుగుతున్న అన్యాయాలను తెలిపానే తప్ప నాకు వ్యక్తిగతంగా ఏ నాయకుల పైన ఈర్షలేదు. కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీకి నష్టం జరుగుతుందని పలుమార్లు అధిష్టానం చెప్పినప్పటికీ రోజు రోజుకి నాకు కార్యకర్తల నుండి పెరుగుతున్న ఫిర్యాదుల మేరకు ఎమ్మెల్సీకి వివరణ తెలపాలని ఉద్దేశంతో వారి ఇంటికి వెళ్లడం జరిగింది తప్ప వేరే ఏమీ లేదు అంటూ ఇప్పటికైనా కొత్తగా వచ్చిన నాయకులకు పాత నాయకులతో సమన్వయం చేసేలా ఒక కమిటీని ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేస్తూ నేను ఎల్లప్పుడూ కాంగ్రెస్ పార్టీ విధి విధానాలకు కట్టుబడి ఉంటూ కార్యకర్తలకు నాయకులకు ప్రజలకు అండగా ఉంటానని ఒక ప్రకటనలు తెలిపారు.



## కాంగ్రెస్ నాయకుడు పొట్ల సురేష్ వేధింపుల నుండి తమకు రక్షణ కల్పించాలి.

**బెల్లంపల్లి, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలోని 1వ వార్డుకు చెందిన కాంగ్రెస్ నాయకుడు, మాజీ టిడిపి కౌన్సిలర్ పొట్ల సురేష్ వేధింపుల నుండి తమ కుటుంబాన్ని కాపాడాలని కన్నాల బస్తీకి చెందిన బండి రమాదేవి కుటుంబ సభ్యులు మొరపెట్టుకున్నారు. మంగళవారం రోజున బెల్లంపల్లి ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కన్నాల బస్తీలోని 1వ వార్డులో గత 30 ఏళ్ల కిందట తమకు ఆ ప్రాంతంలో ఎనిమిది కుటుంబాలు నివసించాయని తెలిపారు. త్రాగునీటికి ఇబ్బందులు తలెత్తడంతో ఇండ్లను విడిచి అదే ప్రాంతంలో అద్దెకు నివసిస్తున్నామని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇంటి అద్దెలు పెరిగిపోవడంతో మళ్లీ తాము నివసించిన పాత భూమిలో గుడిసె వేసుకుంటే స్థానికుడైన పొట్ల సురేష్ అనే నాయకుడు తమను వేధింపులకు గురి చేస్తున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. తాము గుడిసె వేసుకున్న భూమి మొత్తం తనదేనంటూ నకిలీ పత్రాలు చూపించి బెదిరింపులకు గురి చేస్తున్నాడని ఆందోళన వ్యక్తం చేశారు. తమకు జరిగిన అన్యాయాన్ని మాజీ మున్సిపల్ చైర్మన్ మత్తమారి సూరిబాబు దృష్టికి కూడా తీసుకువచ్చామని తెలిపారు. గత నాలుగు రోజులుగా మున్సిపల్ సిబ్బంది, సింగరేణి సెక్యూరిటీ అధికారులు కన్నాల బస్తీలోని తమ గుడిసె వద్దకు వచ్చి తొలగించే ప్రయత్నాలు చేశారని ఆవేద వ్యక్తం చేశారు. మంగళవారం రోజున ఉదయం పొట్ల సురేష్ తమ గుడిసె వద్దకు వచ్చి సెల్ ఫోన్ తో ఫోటోలు, వీడియోలు చిత్రీకరించి ఈ భూమి తనదేనంటూ మమ్మల్ని బెదిరించాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ కాంగ్రెస్ నాయకుల వద్దకు వెళ్లి చెప్పిన తనను ఎవరూ ఏమీ చేయలేరంటూ నానా హంగామా చేశాడని వాపోయారు. తాము అత్యంత నిరుపేదలమని, ఉండడానికి కనీసం పూరిగుడిస కూడా లేదని కన్నీళ్లు పెట్టుకున్నారు. మునిసిపల్, సింగరేణి అధికారులు తమకు సహకరించాలని వారు వేడుకున్నారు. తమ భూమిని ఆక్రమించే ప్రయత్నాలు చేస్తున్న నాయకుడు పొట్ల సురేష్ పై చర్యలు తీసుకోవాలని వారు అధికారులను వేడుకున్నారు. ఈ సమావేశంలో బాధిత కుటుంబ సభ్యులు చిలుక సాయికిరణ్, చిలుక దీక్ష రాంషీలు పాల్గొన్నారు.

## హామీలు నెరవేర్చాలని ఆశా వర్కర్ల నిరసన,ర్యాలీ.

**కాగ జ్ నగర్ సూర్య మేజర్ న్యూస్**

కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో ఆశా వర్కర్లు నల్ల బ్యాడ్జీలతో నిరసన ర్యాలీ.ఆశా వర్కర్ల యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా సిఐటియు ఆధ్వర్యంలో.మంగళవారం కాగజ్ నగర్ పట్టణ కేంద్రంలో నిరసన ర్యాలీ చేపట్టడం జరిగింది. ఈ ర్యాలీ బాలభారతి హైస్కూల్ నుండి బయలు దేరి అంబేద్కర్ చౌక్ మీదుగా రాజీవ్ గాంధీ చౌరస్తా వరకు నిరసన ప్రదర్శన వరకు నిర్వహించడం జరిగింది.ఈనెల 24న జరిగిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని పోలీసు వర్గాలు అడ్డుకొని ఆశా వర్కర్లను అరెస్టు చేయటాన్ని నిరసిస్తూ నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ముంజం. శ్రీనివాస్ పాల్గొని మాట్లాడాతూ ఆశా వర్కర్లు అడుగుతున్నది గొంతెమ్మ కోరికలు కాదని గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఇస్తానన్న 18 వేల రూపాయలు వేతనం ఇవ్వాలని అడుగుతుంటే ప్రభుత్వం నిరంకుశంగా ఈ ప్రభుత్వం వ్యవహరించటం సరైనది కాదని ఆయన అన్నారు ఈ రాష్ట్రంలో ప్రజా పాలన అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం సంఘటిత అసంఘటిత స్కీమ్ వర్కర్ల పట్ల నిరంకుశంగా వ్యవహరిస్తుందని ఎక్కడికక్కడ నిర్బంధిస్తుందని ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రజా పాలన లో ప్రజా సమస్యలు తెలుపుకునే హక్కు కూడా లేకుండా పోయిందని ఆయన అన్నారు ఈ రాష్ట్రంలో ఆశా వర్కర్లు శాంతియుతంగా తమ తమ సమస్యలు పరిష్కరించాలని కమిషనర్ను కలవడానికి చలో హైదరాబాద్ నిర్వహిస్తుంటే ప్రభుత్వం నిర్బంధకాండను ప్రయోగించడం సరైన పద్ధతి కాదని దానిని విరమించుకొని ఆశ వర్కర్లతో చర్చలు జరిపి వారి సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఆశా వర్కర్ల ఉద్యమాన్ని ప్రజా ఉద్యమంగా రూపకల్పన చేసి ఈ రాష్ట్రాన్ని స్పందింప చేస్తామని ఆయన అన్నారూ అందుకే నిరసన కార్యక్రమాలు తెలపడం జరిగింది. అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి పద్మ.నాయకులు పంచశీలా జయ. జమీల. దమయంతి. సురేఖ. సుమలత.సంధ్య. ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కోట. శ్రీనివాస్. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ఆనంద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ పాలనలో ఆగమైతున్న బతుకులు- ఆర్.ఎస్.పీ

**కాగజ్‌నగర్ , సూర్య మేజర్ న్యూస్**

గత 15 నెలల కాంగ్రెస్ పాలనలో గ్రామాల్లో పాలన సాగక ఆగమైతున్నాయని,సర్పంచ్‌లు లేక,నిధులు రాక అభివృద్ధి జరగక ప్రజలు అవస్థలు పడుతున్నారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విమర్శించారు. మంగళవారం కాగజ్‌నగర్ మండలంలోని భట్‌పల్లి గ్రామంలో పర్యటించిన ఆయన గ్రామస్థులను కలిసి స్థానిక సమస్యలు తెలుసుకున్నారు. గ్రామాల్లో గత 15 నెలలుగా సర్పంచ్‌లు లేకపోవడంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నుండి నిధులు రాక,కనీసం వీధి లైట్లు పెట్టే పరిస్థితి లేదన్నారు. గ్రామాల్లో మురికి కాల్వలు అధ్వాన్నంగా ఉన్నాయన్నారు. గ్రామ పంచాయితీ ట్రాక్టర్లకు డీజిల్ పోసే దిక్కులేదన్నారు.పారిశుధ్య కార్మికులకు కూడా సరైన సమయంలో జీతాలు రాక ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి గ్రామాలు ఎలాంటి అభివృద్ధికి నోచుకోవడం లేదన్నారు. ఇప్పటి వరకు స్థానిక సంస్థల ఎన్నికలు ఎపుడుంటాయో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కూడా క్లారిటీ లేదని విమర్శించారు.ఎలాంటి వసతులు లేకపోయినా ప్రతి నెలా పన్నులు మాత్రం క్రమం తప్పకుండా వసూలు చేస్తున్నారని,గ్రామస్థులు సౌకర్యాలు కల్పించకపోతే పన్నులు ఎందుకు చెల్లించాలని నిలదీశారు. తుంగమడుగు గ్రామస్తులను కలిసి వారి సమస్యలు తెలుసుకొన్నారు. అక్కడ అంగన్ వాడీ కేంద్రం ఏర్పాటుకు కృషి చేస్తానని మాటిచ్చారు. తుంగమడుగు గ్రామానికి రోడ్డు వేయడం ఎమ్మెల్యేకు చేతకావడం లేదన్నారు. గెలిచిన ఆరు నెలల్లో రోడ్డు వేయిస్తానని చెప్పి, గెలిచిన తర్వాత ఎమ్మెల్యే గ్రామానికి కూడా రావట్లేదన్నారు. గత ఎమ్మెల్యే కోనప్ప కొబ్బరికాయలు కొట్టి ప్రజలకు ఆశ జూపి వదిలేశారని ఎద్దేవా చేశారు. నెల రోజుల్లో ఆ గ్రామానికి రోడ్డు వేయకుంటే వందలాది మందితో నిరసన కార్యక్రమాలు చేస్తామని హెచ్చరించారు.అకాల వర్షాల వల్ల పంట నష్టం జరిగిన రైతులకు ఎన్ని రోజుల్లో ఎకరానికి ఎంత పరిహారం చెల్లిస్తారో అసెంబ్లీ వేదికగా ప్రకటించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్ యాదవ్,కాశపాక రాజు, అంజన్న,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## చదువుకున్న పాఠశాల రుణం తీర్చుకోవడం అదృష్టం - కొత్త కిషోర్ కుమార్.

**లక్సెట్టిపేట, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్ :** చిన్నప్పుడు చదువుకున్న పాఠశాలకు రుణం తీర్చుకోవడం తన అదృష్టమని అప్పటి యుపిఎస్ ఇప్పటి జడ్పీహెచ్ఎస్ పాఠశాల పూర్వ విద్యార్థి కొత్త కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం పట్టణంలోని జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో తను చదువుకున్న పాఠశాలలో విద్యార్థులకు సౌకర్యాలు లేవని పాఠశాల హెచ్ఎం సునంద తన దృష్టికి తేవడంతో వారి తాత కీర్తిశేషులువొజ్జల చంద్రమౌళి జ్ఞాపకార్థంగా 54 వేల రూపాయలతో టేబుల్లు, బీరువాలు, బ్లాక్ బోర్డులు అందించారు. ఈ సందర్భంగా కొత్త కిషోర్ కుమార్ మాట్లాడుతూ తాను ఈ పాఠశాలలో చదువుకొని జెపి మోర్గాన్లో సాఫ్ట్వేర్ ఇంజనీర్ గా పని చేస్తున్నానని తన చిన్ననాటి పాఠశాలలో సౌకర్యాలు ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందన్నారు. కొంత మంది విద్యార్థులతో మాట్లాడిన ఆయన వారి అభిరుచులను కనుక్కొని తన సహ విద్యార్థులతో చర్చించి మరింత సహాయం అందేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఇద్దరు విద్యార్థులతో మాట్లాడిన అనంతరం వారు టెన్త్ క్లాస్‌లో 10 జీపీఏ పొందుతామని హామీ ఇవ్వడంతో వారికి తగిన బహుమతి ఇస్తానని ఈ వాగ్దానం చేశారు. అనంతరం పాఠశాల హెచ్ఎం సునంద మాట్లాడుతూ ఎప్పుడో చదువుకున్న ఇప్పటివరకు గుర్తుంచుకొని విద్యార్థుల కోసం పలు వస్తువులు అందించడం ఆనందం కలిగించే విషయం అన్నారు. కిషోర్ కుమార్ ను ఆదర్శంగా తీసుకొని మరింత మంది పూర్వ విద్యార్థులు పాఠశాలకు సాయం చేసి విద్యార్థుల భవిష్యత్తుకు తోడ్పడాలన్నారు. గతంలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం లో పాఠశాల సమస్యలు దృష్టికి తేగా కిషోర్ కుమార్ స్పందించి 54 వేల రూపాయలు తాను ఇస్తానని అవసరమైన వస్తువులు కొనుగోలు చేసుకోమని చెప్పారన్నారు. అందులోని ప్రతి పైసా విద్యార్థుల అభివృద్ధి కోసం అవసరమయ్యే వస్తువులు కొనుగోలు చేశానన్నారు. ఈ సందర్భంగా దాత కొత్త కిషోర్ కుమార్ కు పాఠశాల సిబ్బంది ఉపాధ్యాయులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కే రవీందర్, సుజాత, మాయ, వసంత, సంపూర్ణ, రామ్మోహన్ రెడ్డి, సరిత, స్వప్న పూర్వ విద్యార్థి బృందం నలినీకాంత్, దిగంబర్, శిరీష్, రమేష్, జగదీష్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 29న బెజ్జూర్ వారసంత వేలం

**బెజ్జూర్,సూర్య మేజర్ న్యూస్:** బెజ్జూర్ మండల కేంద్రంలోని వారసంతను 2025-26 ఆర్థిక సంవత్సరానికి ఈనెల 29న వేలం వేయనున్నట్లు గ్రామ కార్యదర్శి తుకారాం ఒక ప్రకటనలో తెలిపారు.వేలంపాటను గ్రామపంచాయతీ కార్యాలయావరణలో ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1 వరకు నిర్వహించనున్నామని ఇందులో పాల్గొనదలచిన వారు5వేలరూపాయల ధరవత్తు చెల్లించాలని సూచించారు.వేలంపాటలో వారసంతను దక్కించుకున్న వారు 24 గంటల్లోపు 50% డబ్బును చెల్లించాలని,తదుపరి సగం జూలై 15వ తేదీ లోపు చెల్లించాలని లేనిచో ధరావత్ జప్తు చేయబడి,తిరిగి వేలం పాట నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## చిన్నారి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తినీ అరెస్టు చేసి పోలీసులు

**రామకృష్ణాపూర్, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్**

రామకృష్ణాపూర్‌లో నివసించే ఒక వ్యక్తి,10 సంవత్సరాల బాలిక నోరుమూసి, ఆ అమ్మాయిని, అతని ఇంట్లోకి తీసుకెళ్లి అమ్మాయి పట్ల అసభ్యకరంగా ప్రవర్తించినట్లుగా ఆ అమ్మాయి తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దర్యాప్తు అనంతరం అట్టి వ్యక్తి పై పోక్స్ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్ కొరకు అతన్ని కోర్టులో మేజిస్ట్రేట్ ముందు హాజరు పరిచడమైనదనీ రామకృష్ణాపూర్ ఎస్సై జి రాజశేఖర్ ఒక ప్రకటనలో తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి యువత మొబైల్స్ కు బానిసలుగా మారిపోయి, మొబైల్స్ లలో గుర్తుతెలియని వెబ్ సైట్స్ లను వాటి ద్వారా వచ్చిన వెబ్ లింక్స్ లను ఓపెన్ చేసి తద్వారా వస్తున్నటువంటి అస్లీలమైన వీడియోలను చూస్తున్నారని దానివలన నేరాలకు పాల్పడి వారి భవిష్యత్తు నాశన%శీ% చేసుకుంటున్నారని, కావున, తల్లితండ్రులు తమ పిల్లలను, వారు ఉపయోగిస్తున్న మొబైల్స్ ను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని, ఏది మంచి -చెడు అనేది వారికి వివరించాలని అన్నారు.ఎవరైనా మహిళల పట్ల అయినా, అమ్మాయిల పట్ల అయినా అసభ్యంగా లేదా అమర్యాదగా ప్రవర్తిస్తే అట్టి వ్యక్తుల మీద చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై జి రాజశేఖర్ హెచ్చరించారు.

## ఒకే దేశం ఒకే ఎన్నిక పైనే బీజేపీ దృష్టి..దోని శ్రీ శైలం

**కాగజ్‌నగర్ , సూర్య మేజర్ న్యూస్**

కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా దహెగామ్ మండలంలో మంగళవారం పర్యటించిన బీజేపీ కొమురం భీం జిల్లా అధ్యక్షులు దోని శ్రీశైలం.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ,ఒకే దేశం ఒకే ఎన్నిక వల్ల ఎన్నికల ఖర్చు తగ్గి. ఎన్నికల కోడ్ అనేది దేశం అంతటా ఒకే సారి ఉండి పనులు సజావుగా చేసుకునే వీలు ఉంటుంది మరియు దేశ ఆర్థిక వ్యవస్థ కూడా పటిష్టంగా ఉంటుంది. ఒక్కో రాష్ట్రానికి ఒక్కొక్క సారి ఎన్నికలు ఉండడం వల్ల పరిపాలన సజావుగా సాగడం లేదు. ప్రభుత్వ అధికారులు కూడా ఎన్నికల విధులలో ఉండడం వలన అభివృద్ధి పనులు జరగడం లేదన్నారు. ఈ విషయాన్నీ అన్ని వర్గాల వారికి మేధావులకి ఉద్యోగులకు తెలియ జేసి, మద్దతు కూడగట్టాలని సూచించారు.బీజేపీ పార్టీ నాయకులు, కార్యకర్తలు దేశం యొక్క హితం కోసమే పాల్పడతారని,తెలియచేస్తూ దేశం కోసం, సనాతన ధర్మం కోసం ప్రాణత్యాగం చేసిన శివాజీ, శంభాజీ మహరాజ్ గారిని స్మరించుకుంటూ అదే విధంగా పార్టీ కార్యకర్తలు దేశం కోసం పని చేయాలని చెప్పారు.ఈ కార్యక్రమం లో మండల అధ్యక్షులు రావర్తి ధనుంజయ్, వన్ నేషన్ వన్ ఎలక్షన్ కన్వీనర్ అరిగెల నాగేశ్వరరావు, కో కన్వీనర్ వీరభద్రచారి,మండల కన్వీనర్ ప్రభాకర్ గౌడ్ ,కో కన్వీనర్ దామోదర్ గౌడ్ , పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోండి

**మందమర్రి, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్.**

జిల్లా వ్యాప్తంగా ప్రతి మండలంలోని తహసిల్దార్ ల ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని తలసేమియా వెల్ఫేర్ సొసైటీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కాసర్ల రంజిత్ కుమార్ మీడియా ద్వారా కలెక్టర్ ను కోరారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రెడ్ క్రాస్ సొసైటీ రక్తనిధి కేంద్రంలో తల సేమియా సికిల్ సెల్ వ్యాధిగ్రస్తులు 832 మంది ఉన్నారని, వీరికి ప్రతి 15 రోజులకు ఒకసారి రక్త మార్పిడి తప్పనిసరి అని, బ్లడ్ బ్యాంకులో రక్తం కొరత తీవ్రంగా ఉన్నందున వ్యాధిగ్రస్తుల సౌకర్యార్థం రక్తదాన శిబిరాలు నిర్వహించాలని కోరారు. గత వేసవి కాలంలో రెవెన్యూ శాఖ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి వ్యాధిగ్రస్తులకు అండగా నిలిచారని, ప్రస్తుతం వేసవి కావడం విద్యార్థులకు వార్షిక పరీక్షలు జరుగుతుండటంతో అనేకమంది రక్తదానానికి ముందుకు రావడంలేదని దీనిని దృష్టిలో పెట్టుకొని పోలీస్ శాఖ, రెవెన్యూ శాఖల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు నిర్వహించి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకోవాలని మీడియా వేదికగా కలెక్టర్ ను కోరారు.

## జన్నారం వారసంత లో కొనసాగుతున్న మజ్జిగ పంపిణీ

**జన్నారం, మార్చి 25, సూర్య మేజర్ న్యూస్ :**

మండుతున్న ఎండలను దృష్టిలో పెట్టుకుని వారసంతకు వచ్చే ప్రజలకు పిసిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొనకల్ పంచాయతీ పరిధిలో గల గాంధీనగర్ కాలనీకి చెందిన యువ నాయకులు ముడుగు ప్రవీణ్ కుమార్ ఉచితంగా మజ్జిగ పంపిణీ చేశారు. గత నాలుగు వారాలుగా ప్రతి మంగళవారం జరిగే వారసంతలో వందలది మందికి మజ్జిగను తయారు చేయించి పంపిణీ చేయడం పట్ల వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు వేసవి తాపాన్ని తీర్చుకుంటున్నారు. ఉచిత మజ్జిగను పంపిణీ చేస్తున్న ముడుగు ప్రవీణ్ ను మండల ప్రజలు అభినందిస్తున్నారు.